క్లుప్తంగా

పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులు

రామన్నపేట : పేదల పక్షాన పోరాడే కమ్యూనిస్టులకు ప్రజల పక్షాన ప్రశ్నించే అధికారం ఇవ్వాలని సీపీఎం నాయకులు కోరారు. శనివారం భువనగిరి సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని లక్ష్మాపురం, కొత్త గూడెంలలో ఉపాధిహామీ పని ప్రదేశంలో ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, జెల్లెల పెంటయ్య, నీల ఐలయ్య, మేడబోయిన మమత, బోయిని ఆనంద్, గంటెపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ



అల్పాహారం పంపిణీ చేస్తున్న సత్తయ్య

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజిపురం గ్రామంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణలో శిక్షణ పొందుతున్న ఖోఖో క్రీడాకారులకు శనివారం ఔసలి సత్తయ్య కుమార్తె అరుణశ్రీ క్రీడాకారులకు అల్పాహారం, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ విద్యాకమిటీ చైర్మన్ కదారి కష్ణ, సీనియర్ క్రీడాకారుడు పిట్టల శ్రీశైలం, గునుగుంట్ల బాలకష్ణ, కుంచం సాయి తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నకు మద్దతు

మోత్కూరు : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకే మున్నూరు కాపుల సంఘం మద్దతు ఇస్తుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు బయ్యని రాజు తెలిపారు. శనివారం జరిగిన మున్నూరుకాపు మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అని, తమ సంఘం మద్దతు ఆయనకే ఉంటుందని తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటుతో అత్యధిక మెజార్టీతో గెలిపించే శాసన మండలికి పంపించే విధంగా కృషి చేస్తామన్నారు. సమావేశంలో మున్నూరు కాపు సంఘం మండల నాయకులు సకినాల మదన్‌మోహన్, కందుల విక్రాంత్, మామిడాల యాకేష్, బయ్యని జనార్దన్, బయ్యని గిరి ప్రసాద్ పాల్గొన్నారు.

ఈబీఎస్‌బీ క్యాంప్‌నకు ఎంపిక

బీబీనగర్: మండలంలోని గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థి హర్షిత శర్మ ఎన్‌సీసీ నిర్వహించే ఈబీఎస్‌బీ(ఏక్ భారత్.. శ్రేష్ఠ భారత్) స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపునకు ఎంపికై నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంప్‌లో భాగంగా ఈనెల 14నుంచి 25వ తేదీ వరకు సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో దేశ సమైక్యత, సమగ్రత, బంధవ్యాలను పెంచడమే లక్ష్యంగా చేపట్టనున్న కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొన్నున్నట్లు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వెన్‌రెడ్డి సంధ్య

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, గాంధీ గ్లోబల్ సంస్థ చైర్మన్ గున్న రాజేందర్‌రెడ్డి, కృష్ణారావు, ఉజ్జిని మంజుల, పోలోజు శ్రీలత, వనం మమత, ముటుకుల్లోజు నీరజ, సూరోజు శోభారాణి, బొబ్బిళ్ల సంధ్య, భవాని, పుష్ప, శ్రీలత, కీర్తన, ఝాన్సీ పాల్గొన్నారు.

నేటి నుంచి ఉర్సు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి వెంట తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న హజరత్ సయ్యద్–ష అబ్బాస్ ఖధిరి దర్గా ఉర్సు నేటి (ఆదివారం) నుంచి ప్రారంభం అవుతుందని దర్గా ముతావలి యండి.సలీం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

రామన్నపేట : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రైతుసంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం దిగుమతి విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కొనుగోళ్లు ప్రారంభమై నెలరోజులు దాటినా సగం ధాన్యం కూడా కొనలేదని ఆరోపించారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ గాలయ్యకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, గొరిగె సోములు, బూడిద భిక్షం, నీల ఐలయ్య, ఎర్ర కాటమయ్య, చిట్టిమల్ల సుదర్శన్, అంబాల నర్సింహ, సల్ల గిరి, మాధవరెడ్డి, ఆవనగంటి స్వామి పాల్గొన్నారు.

• పిలాయిపల్లి కాలువే..

భూదాన్‌పోచంపల్లి : ఈ చిత్రంలో పచ్చగా కన్పిస్తుంది.. ఇదేదో పంటపొలం అనుకుంటే పొరపాటే. ఇది పిలాయిపల్లి కాలువ. భూదాన్ పోచంపల్లి మండలంలోని పిలాయిపల్లి గ్రామ శివారు గుండా పోతున్న పిలాయిపల్లి కాలువంతా గుర్రపుడెక్కాకుతో ఇలా నిండిపోయింది. మూసీ నీటికి గుర్రపుడెక్కాకు విపరీతంగా పెరిగి కాలువను పూర్తిగా కప్పేసింది. దాంతో నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారింది.



గుర్రపుడెక్కతో నిండిన పిలాయిపల్లి కాలువ

వైభవంగా శ్రీరామలింగేశ్వర స్వామి కల్యాణం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో శ్రీరామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలను శనివారం వైభవంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి శ్రీశివ పార్వతుల కల్యాణం జరిపించారు. శనివారం వేద పండితులతో బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆడపడుచులచే బొడ్రాయికి జలాభిషేకం చేశారు. రాత్రి స్వామి వారి రథోత్సవం నిర్వహించారు. పురోహితులు చంద్రశేఖరశాస్త్రి, గంగాధరం పంతులు, కార్తీక్ శర్మలు పాల్గొనగా ఈ కార్యక్రమంలో ఏనుగు సుధాకర్‌రెడ్డి, ఏనుగు సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గుండెగాని అయిలయ్య, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్‌తో పాటు డైరెక్టర్‌లు,



కల్యాణంలో పాల్గొన్న గ్రామస్తులు

అఖిల పక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, పూర్ణచందర్‌రాజు, బీసు చందర్ గౌడ్, యాస ఇంద్రారెడ్డి, గడ్డం దశరథ గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, నాతి రాజు, నోముల యాదగిరి, గజరాజు కాశీనథ్, బూడిద శేఖర్, మల్లేశం పాల్గొన్నారు.

కోమటిరెడ్డి సోదరులకు రాజకీయ పతనం తప్పదు

• ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్

చౌటుప్పల్ : కోమటిరెడ్డి సోదరుల కింద సీఎం రేవంత్‌రెడ్డి బాంబు పెట్టారని.. మేల్కోకపోతే రాజకీయ పతనం తప్పదని బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. చౌటుప్పల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి సగం సగం తెలివి ఉందన్నారు. అలాంటి వారు సమాజానికి చాలా ప్రమాదకరమని అన్నారు. ఎన్నికల్లో బూర నర్సయ్యాడ్ ఒంటరి అని ప్రచారం చేస్తున్నారని, ఒంటరినే అయితే తనను ఓడించేందుకు సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు ఏకమయ్యారని ప్రశ్నించారు. కులాలు, మతాలు అంటూ మాట్లాడే అర్హత రాజగోపాల్‌రెడ్డికి లేదన్నారు. అదే నిజమైతే ఎంపీ అభ్యర్థిగా బీసీని ఎందుకు ఎంపిక చేయలేదని ప్రశ్నించారు. ఎంపీ సీటు తన భార్యకు ఇప్పించుకోవాలని చివరి వరకూ ప్రయత్నం ఎందుకు చేశారో చెప్పాలన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ చాడ సురేష్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి, దోనూరి వీరారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, నాయకులు నోముల దయానంద్, దశ్వంత్‌రెడ్డి, పడాల శ్రీనివాస్, నకిరేకంటి మొగి లయ్య, రమనగోని శంకర్, దూడల భిక్షంగౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఆలె చిరంజీవి, చినుకని మల్లేశం, బత్తుల జంగయ్య, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్

బహిరంగ సభాస్థలం పరిశీలన

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈనెల 6న చౌటుప్పల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని బీజేపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎంపీ చాడ సురేష్‌రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని ముస్కు మదుసూధన్‌రెడ్డి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలకు చెందిన గ్రౌండ్‌లో ఈ బహిరంగ సభను ఏర్పాటు చేశామని తెలిపారు. శనివారం సాయంత్రం బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను ఎంఎంఆర్ స్టేడియంలో పరిశీలించారు. హెలీప్యాడ్, ఇతర ఏర్పాట్లపై ఆర్ అండ్‌బీ అధికారులతో సమీక్షించారు. అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. సభకు ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా హాజరుకానున్నారని తెలిపారు. వారివెంట దోనూరి వీరారెడ్డి, పాశం భాస్కర్, బందారపు లింగస్వామి, రమనగోని శంకర్, దూడల భిక్షంగౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

బీబీనగర్: భువనగిరి ప్రాంత అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని వెంకిర్యాల గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపిస్తే ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి కృషి చేయగలడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు ఓట్లు వేయాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పాట్కోళ్ల శ్యామ్‌గౌడ్, ఎంపీటీసీ గోలి నరేందర్‌రెడ్డి, వసంత బస్వయ్య, నాయకులు అచ్చయ్యగౌడ్, బాల్‌రాజుగౌడ్, నరసింహ, భూపాల్‌రెడ్డి, కుమార్, మహేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

చౌటుప్పల్ : మండల పరిధిలోని చిన్నకొండూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు శనివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరినవారిలో దేప అంజిరెడ్డి, గోలికార్ ప్రభాకర్, పాపగళ్ల మహేష్, అమీర్, భిక్షం, రాజు, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, శ్రీశైలం, శ్రావణ్, లింగస్వామి, బాబు, నర్సింహ, మల్లయ్య, సత్యనారాయణ, చలమంద, షరీఫ్ ఉన్నారు. కార్యక్రమంలో బోయ దేవేందర్, బక్క శ్రీనాథ్, తీగుళ్ల చంద్రయ్య, దోర్నాల శ్రీనివాస్, తీగుళ్ల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

మోత్కూరు: భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం మున్సిపల్ కేంద్రంతో పాటు దత్తప్పగూడెం, పాలడుగు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వానికి అధిక నిధులు వచ్చే అవకాశం ఉందని, దీంతో అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఆకవరం లక్ష్మణాచారి, మాజీ సర్పంచ్‌లు మరిపల్లి యాదయ్య, అంతటి నర్సయ్య, నాయకులు అంతటి వెంకటయ్య, గుర్రం లక్ష్మినర్సింహమ్మరెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎం.డి.ఖాజామియా, పోచం భిక్షపతి, చిర్రబోయిన కొమురయ్య, కొప్పుల సోమిరెడ్డి పాల్గొన్నారు.



బీబీనగర్ : వెంకిర్యాలలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి

కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలి

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం పట్టణ కేంద్రంలోని గాంధీనగర్, ఇందిరానగర్ కాలనీలో కాంగ్రెస్‌నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మోటె రజితరాజు, గునిగంటి రమేశ్‌గౌడ్, కుక్క కుమార్, చేరాల సుధీర్, మోటె మహేశ్, చేరాల మహేశ్, గునిగంటి సుభాష్, గ్యార సందీప్, పెద్దల సన్నీ పాల్గొన్నారు.

చామలను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

రామన్నపేట : భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం రామన్నపేట, సిరిపురం, వెల్లంకి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఎండీ రెహాన్, వనం హర్షిని తాజామాజీ సర్పంచ్ గోదాసు శిరీష, ఎండీ జమీరొద్దిన్, జెల్ల వెంకటేశం, అయిటిపాముల పెద్దులు, నిమ్మల మధు, తాటిపాముల శేఖర్, పున్న నారసింహ, తాళ్లపల్లి సత్తిరెడ్డి, ఎండీ అక్రం, మీర్జా బషీర్‌బేగ్, అప్పం గోయేల్, పున్న వెంకటేశం, జగదీష్, రాపోలు రమేష్, గురుకు శివ, శంకరయ్య పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యాన్ని సాధించాలి

భువనగిరి రూరల్ : కాంగ్రెస్ పార్టీకి ఓటేసి ఇందిరమ్మ రాజ్యాన్ని సాధించాలని కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ గోద శ్రీనివాస్ గౌడ్, గోద రాహుల్ గౌడ్ అన్నారు. మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీకి ఓటేసి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కొంతం సత్తిరెడ్డి, గోద సాయిలు గౌడ్, పన్నీరు యాదగిరి, ఎండి.పకీర్, గోద వెంకటేశం పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

వలిగొండ : పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ్ ఎండి సయ్యద్, కాసుల వెంకన్న, పోలేపాక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హోం ఓటింగ్ ప్రారంభం

చౌటుప్పల్ : మండలంలో హోం ఓటింగ్‌ను శనివారం అధికారులు ప్రారంభించారు. అందులో భాగంగా పంతంగి, అంకిరెడ్డిగూడెం, కుంట్లగూడెం, తాళ్లసింగారం, లింగోజిగూడెం గ్రామాల నుంచి దరఖాస్తు చేసుకున్న 21మందితో అధికారులు ఓటు వేయించారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ హరికృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రావు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ముందుగా దరఖాస్తు చేసుకున్న 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు హోం ఓటింగ్ పక్రియను శనివారం ఎన్నికల అధికారులు నిర్వహించారు. మండలంలోని చీకటిమామిడి, మర్యాల, చౌదర్‌పల్లి, లక్ష్మీతండా,కంచల్ తండా, తిమ్మాపూర్ గ్రామాల్లో హోం ఓటింగ్ పక్రియ సాగింది.మండల వ్యాప్తంగా 35 మంది వృద్ధులు, వికలాంగులు హోం ఓటింగ్ దరఖాస్తు చేసుకున్నారని శనివారం 18 మంది వ్యక్తులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహసీల్దారు శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్‌ఐ వెంకట్ రెడ్డి, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

గుండాలలో..

గుండాల : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ముందుగా దరఖాస్తు చేసుకున్న 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులకు శనివారం ఇంటి వద్దకే ఓటు కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. మండలంలోని అనంతారంలో 8 ఓట్లు, బ్రాహ్మణపల్లిలో 1, గుండాలలో 4 ఓట్లు దరఖాస్తు చేసుకున్న వారి ఓట్లు వేయించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌ఐ వెంకటేశ్వర్లు, ఏఎస్‌ఐ శ్రీనివాసాచారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అనూష, ఏఈఓ రాంసింగ్ పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో ఓటు వేస్తున్న వృద్ధుడు

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల సేకరణ

భువనగిరి రూరల్ : మండలంలోని వివిధ గ్రామాల్లో 80 సంవత్సరాలను పైబడిన ఓటర్లకు ఇంటికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ఓట్లను సేకరిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 223 మంది గ్రామీణ ప్రాంతాల ఓటర్లు దరఖాస్తు చేసుకోగా అందులో భాగంగా మండలంలోని గ్రామాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల సేకరణ కొనసాగుతుంది.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి



కొల్లూరు గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరురూరల్ : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆలేరు మండలంలోని గొలనుకొండ, శారాజిపేట, కొల్లూరు, టంగుటూరు, గుండ్లగుడెం, పటేల్‌గుడెం ,శ్రీనివాస్‌పురం, కొలనుపాక గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడెం సంజీవ్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, ఎంపీపీ అశోక్, చీర శ్రీశైలం, కె.వెంకటేశ్వరాజు, ఎంఎ ఎజాజ్, యాదగిరి, భాస్కర్, సాగర్‌రెడ్డి, ఉప్పలయ్య, ఎండి సలీం, తుంగ కుమార్ కూళ్ల నర్సింహులు, వట్టిపల్లిరాజు, పర్వతాలు, లోకేష్, దశరథ, సంపత్, సతీష్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు పండ్లు పంపిణీ



క్రీడాకారులకు పండ్లు పంపిణీ చేస్తున్న కేసరి యూత్ ఉపాధ్యక్షుడు నర్సింగరావు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో జిల్లా యువజన క్రీడాభివృద్ధి సంస్థ సౌజన్యంతో ఉచిత వేసవి కాలం క్రీడా శిక్షణ శిబిరం కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా క్రీడాకారులకు బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ క్రీడలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలను ఇస్తున్నారు. దీనిలో భాగంగా క్రీడాకారులకు పండ్లు, దుసులను కేసరి యూత్ ఉపాధ్యక్షుడు పంపరి నర్సింగరావు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు సయ్యద్, ఎండీ హబీబ్, పర్వతాలు, కోచ్ గుండ్లపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆడియో విడుదల

భువనగిరి : కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై బుల్లెట్ మాధురి, ఏలె చంద్రశేఖర్ రాసి పాడిన ఆడియోను శనివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టి అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి పాట ద్వారా ప్రజలకు సులభంగా అర్థమవుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. అనంతరం స్థానిక నల్లగొండ చౌరస్తా వద్ద జరిగిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పట్టణ కమిటి అధ్యక్షుడు బలరాం,పట్నం శ్రీనివాస్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

భువనగిరి : బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్ కోరారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పార్టీ పట్టణ బూత్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా కన్వీనర్ కోల్పుల అమరేందర్, మున్సిపల్ మాజీచైర్మన్ అంజనేయులు, పార్టీ పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ కిష్టయ్య,ఎండి అజీమ్, కడారి వినోద్ పాల్గొన్నారు.

మోటకొండూర్: భువనగిరి పార్లమెంట్ బరిలో ఉన్న క్యామ మల్లేష్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు హరిశంకర్‌గౌడ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య, ఎగ్గిడి కృష్ణ, భూమండ్ల యాదయ్య, అనంతుల జంగారెడ్డి, జివిలికపల్లి వెంకటేష్, రేగు నాగులు ఉన్నారు.

మోత్కూరు : భువనగిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని పాడిచేడు గ్రామంలో శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం బీఆర్‌ఎస్ పార్టీయేనని, పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గిరగాని శ్రీను, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, నాయకులు కె.సోంమల్లు, మల్లం అనిత, మర్రి అనిల్‌కుమార్, దబ్బెటి శైలజ, దాసరి తిరుమలేష్, పేలపూడి మధు, సైదులు, ఇంద్రజ్యోతి, బండ రామనర్సయ్య, అంజయ్య, కొల్లు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



పాడిచేడులో ప్రచారం చేస్తున్న నాయకులు

భువనగిరి రూరల్ : ఉచిత హామీల పేరుతో మోసగిస్తున్న కాంగ్రెస్‌కు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు కోరారు. మండలంలోని తుక్కాపురం గ్రామంలో శనివారం ఉపాధిహామీ కూలీలతో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నోముల మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ రాసాల మల్లేశ్ యాదవ్, పుట్ట వీరేష్ యాదవ్, రత్నపురం వెంకటేశ్, పాండు, జైపాల్ రెడ్డి, జనగాం నరేష్, జనగాం మహేష్, కొత్త సైదులు, జనగాం అశోక్, జనగాం శ్రీను, అన్నంపట్ల బాలయ్య, మాకోలు బాను పాల్గొన్నారు.

వలిగొండ : భువనగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న క్యామ మల్లేశంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు మండలంలోని ఎం.తుర్కపల్లి గ్రామంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తుమ్మల వెంకట్రెడ్డి, డేగల పాండరి, బెల్లి నర్సింహ, నవీన్, పాల్గొన్నారు.

రాజాపేట: భువనగిరి పార్లమెంటు బీర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోసం మడలంలోని పలు గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొల్లపల్లి రాంరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మదర్ డెయిరీ డైరెక్టర్ వెంకట్‌రాంరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాసేవకుడు జహంగీర్‌ను గెలిపించాలి

చౌటుప్పల్ : నిరంతర ప్రజాసేవకుడు ఎండి. జహంగీర్‌ను ఎంపీగా గెలిపించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు కోరారు. స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలు, కష్టజీవులకు పక్షపాతిగా దశాబ్దాలపాటు ప్రజలకు సేవ చేస్తున్న ఎర్రజెండా బిడ్డను ఎంపీగా గెలిపిస్తే ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు.సీపీఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యుడు దండ అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య, నాయకులు పాష, మనోహర్, ధర్మయ్యపాల్గొన్నారు.

ప్రచార జాతా ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో శనివారం సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ గెలుపు కాంక్షిస్తూ ప్రచార జాతను సీపీఎం మండలకార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యుడు ప్రసాదం విష్ణు, కోట రాంచంద్రారెడ్డి, మంచాల మధు, బుగ్గ లక్ష్మయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చెరుపల్లి సీతారాములు

కులం ఆధారంగానే రిజర్వేషన్లు



చౌటుప్పల్ : యువజన సమ్మేళనంలో మాట్లాడుతున్న మురళీధర్‌రావు

• బీజేపీ మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి మురళీధర్‌రావు

చౌటుప్పల్ : రిజర్వేషన్లు మతంతో ఉండవని, కులం ఆధారంగానే ఉంటాయని బీజేపీ మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి, మాజీ జాతీయ ప్రధానకార్యదర్శి మురళీధర్‌రావు తెలిపారు. రాజ్యాంగం ప్రకారంగా వచ్చిన రిజర్వేషన్లను మార్చే ప్రసక్తే ఉండదన్నారు. చౌటుప్పల్‌లో శనివారం బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో యువ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలిస్తుంటే, నడిపిస్తున్నది మాత్రం యువతేనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్లలో 70 ఏయిర్‌పోర్టులు ఇస్తే తాము పదేళ్లలో 100ఇచ్చామన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అవినీతిని నిర్మూలించేందుకుగాను డిజిటల్ పేమెంట్ విధానాన్ని తెచ్చామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రధాని అభ్యర్థి లేదని ఎద్దేవా చేశారు. దేశవ్యాప్తంగా 100సీట్లు తెచ్చుకునేలోపుగా రాహుల్‌గాంధీకి వయస్సు అయిపోతుందని తెలిపారు. దేశాభివృద్ధిలో యువత తీసుకునే నిర్ణయాలే శిరోధార్యమన్నారు. రేపటి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రతి వ్యక్తి కూడా బీజేపీని గెలిపించుకోవాని పిలుపునిచ్చారు. భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు చేవేళ్ల మహేందర్‌లు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో యువమోర్చా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో యువమోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి తరుణ్‌రెడ్డి, అధికార ప్రతినిధి పవన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, ప్రధానకార్యదర్శి దిండు భాస్కర్, మండల, మున్సిపల్ అధ్యక్షుడు పబ్బు వంశీగౌడ్, చింతకింది కిషోర్, నాయకులు వినయ్‌రెడ్డి, నరేష్, వెంకటేష్, శివ పాల్గొన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీదే అధికారం

• భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి రూరల్ : లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని హన్మాపురం, బీఎన్ తిమ్మాపూర్, బస్వాపురం, ముత్తిరెడ్డిగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్రం, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం అధికారంలో ఉంటే అభివృద్ధి సులభ తరమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, చిక్కుల వెంకటేశం, ఎంపీటీసీ సభ్యుడు పాశం శివానంద్, రాంపల్లి కష్ణా, పిన్నం లతరాజు పాల్గొన్నారు.



హన్మాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

చేనేత కళానైపుణ్యాలు భేష్

భూదాన్‌పోచంపల్లి : చేనేత కళా నైపుణ్యాలు భేష్ అని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ రాష్ట్ర చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆయన సారథ్యంలో శనివారం చౌటుప్పల్ మండల అధ్యక్షుడు వెన్‌రెడ్డి సంధ్యారాజు ఆధ్వర్యంలో 20మంది మహిళా ప్రతినిధుల బృందం పోచంపల్లిని సందర్శించారు. వినోబాభావే మందిరాన్ని సందర్శించి అక్కడ భూదానోద్యమ ఫొటో గ్యాలరీలను తిలకించారు. భూదానోద్యమ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. గాంధీ గ్రంథాలయాన్ని పరిశీలించారు. అనంతరం టూరిజం పార్కు, చేనేత గృహాలను సందర్శించి మగ్గాలపై తయారవుతున్న ఇక్కత్ చేనేత వస్త్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో గాంధీగ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కేవీబీ కృష్ణారావు, వినోబాభావే సేవా సంఘం నాయకులు కొయ్యడ నర్సింహ, మురళి, ట్రస్మా నల్లగొండ పట్టణ అధ్యక్షుడు ఎండీ అజీజ్ షరీఫ్, డాక్టర్ ఉజ్జిని మంజుల, బొబ్బిలి సంధ్య, పోలోజు శ్రీలత, శోభారాణి, భవానీ, నీరజ, మమత పాల్గొన్నారు.



వినోబాభావే మందిరాన్ని సందర్శించిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రతినిధులు